


# సుఖాంతం

రచన :

శ్రీ శరత్ చంద్ర పట్నాయిక్.

'రాజారావ్' తన చేతి వాచీకై చూడసాగాడు. సరిగ్గా 12 గం॥ అయింది. సందేహం కలిగిందేమొ, ఇంచుమించి 12 గం॥ కి రెండు, మూడు నిముషాలు తేడా ఉంది. తీయని కలలు కని సుఖంగా నిద్రపోయే సమయం.

టేబిల్ మీద పుస్తకాలు చిందర వందరగా పడియున్నాయి. ఫేను గాలికి అటు ఇటు కొట్టుకుంటున్నాయి. రేడియో విదేశీ సంగీతాన్ని వినిపిస్తుంది. రాత్రి 12 తరువాత విదేశీ సంగీతం కాపోతే మనదేశపు సంగీతం ఎలా వస్తాది.

రాజారావ్ మనసు ఆలోచనలతో నిండసాగాయి. ఎలాగైనా తను నిద్రపోవుటకు ప్రయత్నించాడు.

అయినా ఆత్రుత మనసుకి నిద్ర అంత వేగంగా రాదు. చిరాకుగా రేడియో స్విచ్ ఆఫ్ చేశాడు. సిగరెట్లని ముట్టించాడు.

ఒకే దీక్షగా టేబిల్ మీద నున్న గీతాంజలి ఫోటోకై చూడసాగాడు. పెళ్ళయిన తరువాత తను, గీతాంజలి తీయించుకున్న ఫోటో అది. గీతాంజలిని తన దానిగా చేసుకొనుటకై ఎన్నో కష్టాలు పడ్డాడు పాపం. ఆఖరుకు తనదే జయం కాబట్టి ఎంతో మురిసి పోయాడు కూడా.

గీతాంజలి కేవలం అందగత్తే కాదు, తెలివితేటలలో కూడా చాలా బుధిమంతురాలు రాజారావ్ మతంలో. సిగరెట్ ముక్కను చిరాకుతో కింద వేసి కాలితో నొక్కసాగాడు.

గీత, ఇంతవరకు రాలేదు. ఒచ్చుంటే కారు హార్న్ వినబడి ఉండును. రాధిక ఇంట్లో అసలు ఇంతవరకు ఏంటి చేస్తుంది.? ఆ వేళ రాధిక కొడుకు పుట్టినరోజు. గీతా క్లాస్ మేట్, రాధిక, రాజారావ్ ని కూడా ఆహ్వానించింది! కాని రాజా తెలిసి కూడా వెళ్ళలేదు. అందుకు గీత ఒక్కతే వెళ్ళింది. రాధిక భర్త 'రవికాంత్;' రీడర్ గాయున్నాడు. ఒకరోజు గీత అతని స్టూడెంట్. ఆమె కోసం రవికాంత్ ఎన్నో పాట్లుపడ్డాడు. కాని కొన్ని పరిస్థితుల్లో ఆమె, తనకు దక్కలేదు.

పుట్టినరోజు పండగలో గీతను చూసి రవికాంత్ ఎంతో సంతోషించుంటాడు. మునుపటి కలలు ఈనాడు నిజమైందని ఎంతో మురిసి పోయుంటాడు. గీత ఇప్పటికి రాకపోవుట దీనికి కారణమై ఉండొచ్చు. మరింత ఆలస్యం అవుతున్నా కొలది, రాజామనసులో ఎన్నో అనుమానాలు చెలరేగాయి.

తన పెళ్ళయిన ఒక సం॥ తరువాత రాధిక పెళ్ళి అయింది. రాజాకి సంతానం అంటే ఎంతో భయం. తన తల్లి ఒకనాడు ఎలాగైతే రాజాని కని మరణించిందో, ఆ సంగతి తను ఎన్నడూ మరువలేదు. దీనికి మూలంగా తాను, ఎన్నడూ తండ్రి కాకూడదని నిశ్చయించుకున్నాడు. గీతకు ఇది ఎంత మాత్రం ఇష్టంలేదు.

ఆ తొలిరాత్రి, కానుకగా గీతకు, రాజా కొన్ని కుటుంబ నియంత్రణ, మాత్రలు ఇచ్చియుండెను. ఇదంతా ఆలోచిస్తున్న రాజా ఎప్పుడో నిద్రపోయేడు.

* * * *

తెల్లవారి లేవగా; రాజా పక్కనే పడుకోనున్నది గీత, చీరైనా మార్చుకోలేదు. ఆమె మేకప్ అప్పటికి చెక్కు చెదరకుండా అలాగే ఉంది. ఆమె వేపు చూస్తుంటే ఏదోరకం జాలి కలిగింది రాజాకి. అప్పుడే గీత కూడా లేచింది. తెల్లవారి ఈ రోజు మీ ముఖం చూసేను. ఈ రోజు నా అదృష్టం చాలా బాగుంటాది!


Tel: Export. Phone: 153

మా హృదయపూర్వకన దీపావళి అభినందనలు

ఏనుగు బ్రాండ్

CARNATAKA KNITTING COMPANY
INDIA

CKC

సి. కె. సి. బనియన్లు
ధరించుటకు హాయి నిచ్చును.
అన్నిచోట్ల దొరకును.

తయారించువారు:

The Carnataka Knitting Co.
Post Box No. 252
TIRUPUR-2.


అదృష్టవంతురాలివి, నీ అదృష్టం ఎప్పుడు బాగానే ఉంటుంది గీతా! 'నేను అదృష్టవంతురాలినైతే, మ మీరు అదృష్టవంతులు కారా?'

'తప్పకుండా గీతా'

నేనంత అదృష్టవంతుడ్ని కాకుంటే,నిన్నసలు పెళ్ళి చేసుకో గలిగిందునా! రాజు భుజంమీద మెల్లగా చేయి వేసింది.

* * * *

మన వ్యాపారంలో చాలా నష్టం వచ్చింది గీతా!

నిజంగానా! సుమారు లక్షకి పైనే! లారీ ఏక్సిడెంట్ లో, సరకుతో సహా నష్టం అయింది.

ఫోన్ రింగ్ అవగా, రాజా అందుకున్నాడు.

'హలో'! మేనేజర్ రాజారావ్ స్పీకింగ్!

ఆ! ఆపిల్స్, ఆరెంజ్ వగైరా కొన్ని ఫ్రూట్స్ అర్జంట్ గాకావాలి. ఇప్పటికి 10,000 బోటల్స్ స్టాక్ రడీగా ఉన్నాయి. ఇంకా 10,000 బోటల్స్ తయారైతే వెంటనే రవాణా చేయించాలి.

అలాగా! ఐతే మరొక లారీ ఇప్పుడే బెంగళూర్ పంపిస్తున్నాను. తరువాత నేను స్వయంగా కారులో వెళతాను. ఓ. కే. సర్.

అర్జంట్ గా నేను బెంగళూర్ వెళ్ళాలి గీతా! నేను కూడా మీతో వస్తానండి. వద్దు గీతా.! పనిమీద వెళ్ళేది నేను.

రాజా వెళ్ళేవరకు అలా పోర్టికోలో నిలబడిపోయింది గీతా, కారు స్పీడ్ గా రోడుమీదకు దూసుకుపోయింది.

గీతా ఒక్కతికి ఇంట్లో ఏమి తోచలేదు. రవికాంత్ పరసనల్ ఫోన్ రింగ్ అవుతుంది.

'హలో ' స్త్రీ కంఠం!

మాటాడుతున్నది ఎవరో చెప్పి చూడండి?

ఓ! గీతా!

ఏంటలా ఫోన్ చేశావు. ఇంట్లో ఏం తోచలేదండీ! మీవారితో నీకు తోసుపోలేదా? మావారు పనిమీద బెంగళూర్ వెళ్ళేరు. ఐతే నువ్వే ఇక్కడికొచ్చి మరి! కారులేదుగా, మీరే వస్తే బాగున్ను. ఓ. కే. పోర్టికోలో రవికాంత్ కి ఎదురు చూస్తుంది గీతా. ఓపెన్ టాప్ కారు గాలిలో తమ ఇంటికై దూసుకొస్తుంది. ప్లీజ్ గెట్ ఇన్ గీత, అలా బీచ్ వేపు వెళ్దాం. ఫ్రంట్ సీట్ లో కూర్చుంది గీత. ఆమె తెల్లటి టెరిలిన్ చీర కట్టింది. మెడలో డైమెండ్ నెక్లెస్ తళతళ మెరిసిపోతోంది. పెళ్ళి అయిన తరువాత కూడా నువ్వు మరీ చిన్నదానివి ఐపోతున్నావ్ గీతా!

(తరువాయి 42వ పేజీలో)

నాన్న! పిన్ని ఇంట్లో లేదు. ఎక్కడికో వెళ్ళి పోయింది.

లత! పద ఎక్కడికి వెళ్ళిందో చూద్దాం. ఎక్కడికీ వెళ్ళదు లోపలవుండి వుంటుంది అంటూ లోపలికి వెళ్ళేడు విజయ భర్త.

గది అంతా ఖాళీగా వుంది. ఎంతో అందంగా వున్న గది ఎన్నిరోజులనుంచో చెత్త పెట్టినట్లు గది అంతా వెల వెల బోతున్నది. ఎదురుగుండా గాలికి రెపరెపలాడుతున్న కాగితం కిటికీమీద కనిపించింది. రాత్రి జరిగిన సంఘటన వసంతకు తెలిసే ఈపని చేసిందని లెటర్ చదవటం ప్రారంభించేడు.

అక్కా! నానుంచి రాత్రి జరిగిన సంభాషణవిన్నాను. మీ సంసారం అలా చిన్నా, భిన్నం అవుతుందని వూహించలేదు. కాని నేను ఏ అపరాధం చెయ్యలేదు. నామీద లేనిపోని అనుమానాలు పెట్టుకున్న లోకం గుడ్డిది. చివరకు నువ్వు కూడా నామీద నింద వేసేవు. నేను చేసిన తప్పేమిటో నాకు అంతూ చిక్కలేదు అందరితో సోషల్ గా మాట్లాడడమే ఒక తప్పుగా భావించేరు. ప్రాణంకన్న మిన్నగా నిన్ను చూసుకు న్నాను. నాకు తోడుదొరికినందుకు ఎంతగానో గర్వపడ్డాను. కానీ ఇటువంటి అపనిందలు పడవలసి వస్తుందని కలలో కూడా వూహించలేదు. అందుకే నేను ఇల్లు ఖాళీచేసి వెళ్ళిపోతున్నట్లు కూడా చెప్పలేక పోయాను. పెద్ద వాళ్ళ దెబ్బలాటలు చిన్న వాళ్ళకు ఏం తెలుస్తాయి లేలతను ఏమీ అనకు ఇకమీదట ఎప్పుడూ మీ యింటి ఛాయలకే రానక్కా! లతను ఏడిపించకు బావగారికి నా కృతజ్ఞతా పూర్వకంగా నమస్కారములు అందజేయి నన్ను క్షమిస్తావని ఆశిస్తున్నాను, వచ్చే జన్మలోనైనా నీ ఋణం తీర్చుకుంటాను.

నిర్భాగ్యపు జీవి
వసంత.

ప్రభాకర్ కళ్ళు ఒక్కసారి చెమర్చేయి. నిట్టూర్పు విడుస్తు ఆ వుత్తరాన్ని అక్కడే తునకలుచేసి కిటికి ద్వారా పడేసేడు. లతను ఎత్తుకొని లోపలికి వెళ్ళి పోయేడు.

అప్పటికి మంచు కొంచెం కొంచెంగా తగ్గింది, వెలుగు కిరణాలు కనబడుతున్నాయి. దూరాన్న మంచులో కప్పుకుపోయిన ఇళ్లు కనబడుతున్నాయి. పాపం విజయకి ఇంకా నామీద కోపం తగ్గలేనట్లున్నది. లత యింకా అలా ఏడుస్తునే వుంది. జరిగిన సంఘటన ఒక్కసారిగా మనస్సుకు జ్ఞాపకం రాగానే గుండె బరువు ఎక్కినట్లు అయింది. కంటినీరు తుడుచుకొని తలుపులు మూసి లోపలకు పోయింది వసంత.

(26వ పేజి తరువాయి)

'నిజంగానా'! మరి పిల్లలు జిల్లలు లేరుగా! బీచ్ రోడ్ మీదుగా కారు స్పీడ్ గా దూసుకుపోతుంది. అంత స్పీడ్ గా మీరు డ్రైవ్ చేస్తే నాకు భయము వేస్తుందండీ? నేనుంటుండగా నీకేం భయం గీతా! జనసంచారం లేని జాగాలో ఎక్సిడెంట్ జరగదులే. స్టీరింగ్ మీద నుంచి ఒక చెయ్యితీసి గీతను మరికొంచ దగ్గరగా కూచోబెట్టుకున్నాడు రవికాంత్.

జీవితంలో ఎన్నో తియ్యని కలలు కన్నాను రవికాంత్! కలలు కలలుగా మారిపోయాయి. కథలుగా జరిగి పోతున్నాయి. నాలో సుఖం ఎంతమాత్రం లేకుండా పోయింది. నీలాంటి అదృష్టవంతురాలికి సుఖం కేంలోటు- గీతా! మీకు తెలియదు రవికాంత్! నేను తల్లిని కాలేక పోతున్నాను, అదే నా దుఃఖానికి కారణము.

ఫరవాలేదు గీతా నువ్వు తప్పకుండా తల్లివి కాగలుగుతావ్. ఏమో రవికాంత్.

అలా క్లబ్ కి వెళ్దాం ఏదో, మనసుకి కాస్త శాంతి కలుగుతుంది. క్లబ్ అనగానే గీతకు ఎక్కడ లేని ఆనందం కలిగింది. ఆమె చాలా సినిమాలలో క్లబ్ లను చూసింది, పుస్తకాలలో కూడా చదివింది; గాని కళ్ళార చూచుట ఇదే మొదలు.

'హలో సార్!' ఇవాళ ఇలామీ ఆవిడ్నికూడా తీసుకొచ్చేశారు! వారి ఇరువురిని స్వాగతంచేస్తూ, షీలా డాన్సింగ్ గదిలోకి తోడ్చుకొని పోయింది. గీత ఒక్కసారి ఆశ్చర్యపోయింది. తన కళ్ళను తాగే నమ్మలేక పోయింది. అక్కడ చూసిన దృశ్యం నిజమో, కలో తెలుసుకోలేక పోయింది. ఆదిగో చూడు గీతా! నీ రాజా ఆ మంజులతో ఎలా మత్తుగా ప్రవర్తిస్తున్నాడో! మైకంలో ఉన్న రాజాని, షీలా తన బాహువులలో బంధించి వుంది. గీత మూర్ఛపోతోందని అనుకున్నాడు. ఇక వెళదాం పద రవికాంత్! నిన్ను ఈ దృశ్యం చూపించి చాలా తప్పు పరిచేశాను గీతా! ఇందులో తప్పేముంది! అనుకోకుండా ఒచ్చేం; అనుకోకుండా పోదాం!

ఇంటికి చేరుకునే సరికి రాత్రి 11 గం॥ అయింది. భోజనం చేసి నిద్రపోయింది గీత. ఏమండీ! ఇంకానిద్ర వేవరా! త్వరగా లేవండీ! వేరే గదిలో పడుకున్న భర్తని లేపింది గీత. ఉండు గీత కాస్త కొంచెం సేపు పడుకోనియ్యి. రాత్రి చాలా లేట్ గా వచ్చాను. పాపం! చాలా పనులుండేవి గావల! ఓను గీత చాలా...నవ్వింది మీ వాలకం చూస్తే నవ్వొస్తుందండి. ఆ కళ్ళు రెండూ చాలా లోతుకు దూరేయ్. చాలా బలహీనంగా ఉన్నారే?

(తరువాయి 44వ పేజీలో)

# సాహిత్యము - దేశచరిత్ర



★

* రచన : శ్రీ టి. బి. కృష్ణమూర్తి *

హితముతో కూడినది సాహిత్యము-మానవ ఔన్నత్యము ననుసరించియే సాహిత్య వికాసము కూడ జరుగును. దేశకాల పరిస్థితులనుబట్టి, మానవ శ్రేయస్సునకు అనుగుణముగ సాహిత్యము భిన్నరూపములుగ వ్యక్తమగుచుండును. మానవుడు శాంతి సౌఖ్యములనుకోరును. సంఘమునందు శాంతి భద్రతలు స్థాపింపబడినప్పుడే కాని మానవునకు సుఖము కలుగదు.

సాహిత్యపథములో కవికలమునకు, దేశజనమునకు అత్యంతానుభందమున్నది. కాని సాంఘిక, వ్యక్తిగతము లనబడు ద్వివిధానుబూతులకు భంగము వాటిల్లకుండ సాహిత్యకారుడు చేయగలడు. మొదటిది సాంఘికానుభూతి. మానవుడు సంఘజీవి. తనతోటి మానవునిదుఃఖము తనహృదయమునుకూడ కలవరపఱచి విషాదపఱచును. ఇదితనతోటివానితో గల సాంఘిక సంబంధమును వ్యక్తీకరించుచున్నది. సాహిత్యము-సమానత్వ ముపదేశించి సమైక్యభావనను సాధించును.

రెండవది వ్యక్త్యనుభూతి, మనుష్యునికి గల వ్యక్తి స్వాతంత్ర్యతను నిరూపించును. ఐనను, మనుష్యునికి మధ్య సౌహార్ద్రము, సమభావము సుస్థాపితమైనప్పుడే విశ్వకల్యాణము సార్థకమగును. వ్యక్తిస్వాతంత్ర్యమునకు, సాంఘికాభ్యుదయమునకు భంగము వాటిల్లకుండ సాహిత్యకారుడు వాటిని పునరుజ్జీవింప జేయును. దేశము కోసము మహాకవి గురజాడ 'దేశమంటే మట్టికాదోయ్-దేశమంటే మనుషులోయ్' అని పరమ సత్యాన్ని ప్రబోధించినారు. దేశచరిత్రలను అవలోకించుచు అభ్యుదయకవి శ్రీ శ్రీ 'ఏదేశ చరిత్ర చూచినా-ఏమున్నది గర్వకారణం, నరజాతి చరిత్ర సమస్తం-పరపీడన పరాయనత్వం'' అని నిరూపించినారు. మానవ చరిత్రను పరిశీలించినచో మానవ సంఘ వికాసముతోబాటు సాహిత్య-వికాసము కూడ జరుగుచున్నట్లు గుర్తింప గలము.

మన సాహిత్యము తూర్పు చాళుక్యులకాలమున వెలుగునకు వచ్చెను. అది పదుకొండవ శతాబ్దము. ఆనాటికి పూర్వము సాహిత్యము శిలలపై శాసనములుగ ఆంధ్రదేశమున అచ్చటచ్చట కానవచ్చుచుండెను. సంస్కృతభారతమును-ఆంధ్రీకరించిన 'ఆదికవి' నన్నయభట్టారకుడు ఆంధ్రసాహిత్యమున మొట్టమొదట విప్లవము తెచ్చెను. తమకు అందజేసిన 'పంచమవేదము'నెడి ఈ ఉత్తమకానుకకు తెలుగు ప్రజ నన్నయకు సర్వదా కృతజ్ఞులు.

రాజ్యకాంక్షచే వీరశైవులు వేంగిపై దండెత్తిరి. వీరికి వైదికమునగల వర్ణాశ్రమధర్మము లనవసరములు. కనుక, సంస్కృత పద భూయిష్టమైన నన్నయ రచనకు భిన్నముగ ప్రజారంజములగు 'ద్విపదలు' వ్రాసిరి.

15 వ శతాబ్దిలో దేశము ప్రశాంతముగను, సుభిక్షముగనుండెను. దారిద్ర్యమునకు దారి లేకుండెను. ఇట్టి వాతావరణముగ సాహిత్యము శృంగారభరితమై యుండెను. ప్రకృతి రామణీయకమును, వస్తుగుణ వర్ణనలును, వివిధవర్ణనలతో, దీర్ఘ సమాసములతో, అలంకార భూయిష్టమై, సాంప్రదాయ బద్ధముగ సాహిత్యము వెలసెను. కవి సార్వభౌముడు శ్రీనాధుడీ కాలముననే శృంగారరస ప్రధానములైన శృంగార నైషధము, హరవిలాసము, కాశీఖండము, వీధినాటకము ఇత్యాదులను రచించెను, భక్తి లాలసుడగు పోతన భక్తజన ప్రియతమ గ్రంథము-శ్రీ మదాంధ్ర భాగవతమును రచించెను, మానవ చిత్తప్రవృత్తుల ననుసరించి కూడ సాహిత్య

(42వ పేజీ తరువాయి)

బాత్ రూముకి వెళ్ళి అద్దంలో ముఖం ఒక్కసారి చూస్తే మీకే తెలుస్తుంది, ఈ రూపు రెండురోజుల్లో మారిపోతుంది గీతా! ఐనా ఈ రోజు చాలా సంతోషంగా ఉన్నావు; ఏంటి సంగతి గీతా? మీ సంతోషమే మరి నా సంతోషం కాదా!

అంటే! అదే! సంగతేంటో తెలుసుకొనుటకై రాజా తన చేతుల్లోకి తీసుకొన్నాడు గీతాని. వదలండీ! కొద్ది రోజుల్లో మీరు తండ్రి కాబోతున్నారు. కోపంతో రాజా ఆమెను వదిలించుటకు ప్రయత్నించేడు. కానీ ఆమె గట్టిగా రాజాను పట్టుకుంది. రాజాకు అప్పుడు తెలిసింది తను కలలు గన్నానని.